## నార్కోటిక్ డాగ్ 'రోలెక్స్'తో పోలీసుల తనిఖీలు



**సూర్యాపేట బ్యూరో, శుభోదయ డైనమిక్** గంజాయి నిర్మూలన లక్ష్యంగా సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది నార్కోటిక్ డాగ్ 'రోలెక్స్' సహాయంతో శుక్రవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు హోటళ్లు, దాబాలు, టీ దుకాణాలు, పాన్ షాపులు, విద్యాసంస్థలు, జాతీయ రహదారి వెంట ఉన్న ప్రాంతాల్లో సోదాలు చేపట్టినట్లు ఎస్పై తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం, సరఫరాపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల నాటకం



**నేరేడుచర్ల,శుభోదయ డైనమిక్** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేరేడుచర్ల పురపాలక సంఘం ఆవరణలో మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు చెట్ల పెంపకానికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ రణరంగ నాగయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేరేడుచెర్లలో 3 ప్రీ-ప్రైమరీ పాఠశాలలకు మంజూరు

**నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూర్యాపేట జిల్లాలో 91 ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ (పూర్వ ప్రాథమిక) పాఠశాలలను మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. అందులో భాగంగా నేరేడుచెర్ల మండలానికి 3 ప్రీ-ప్రైమరీ పాఠశాలలు మంజూరయ్యాయి. ఎంపీ పి యస్ దాచారం, ఎంపీ పి యస్ దిర్శించెర్ల,యం పి పి ఎస్ పెంచికల్ దీన్నే పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి పాఠశాలకు ఒక ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్‌తో పాటు ఒక ఆయా నియామకం జరగనుంది. ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు ఇంటర్మీడియట్ (10o2) అర్హతతో పాటు ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్ లేదా ప్రైమరీ ట్రైనింగ్ అర్హత ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. ఆయా పోస్టుకు కనీస అర్హత 7వ తరగతి ఉత్తీర్ణతగా పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపికలో అదే నివాసం, గ్రామ పంచాయతీ, మండలం, జిల్లా ప్రాధాన్యత ఇవ్వనున్నారు. వయోపరిమితి 18 నుంచి 44 సంవత్సరాలు కాగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 5 సంవత్సరాలు, మాజీ సైనికులకు 3 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల సడలింపు ఉంటుందని తెలిపారు. నియామకాలు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన ఉండి, ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లకు నెలకు రూ.8,000, ఆయాలకు రూ.6,000 గౌరవ వేతనం చెల్లించబడుతుందని వెల్లడించారు. దరఖాస్తులు 06-06-2026 నుంచి 10-06-2026 వరకు సంబంధిత మండల విద్యాధికారి కార్యాలయంలో స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుతో పాటు ఆధార్, విద్యా అర్హత, స్టడీ/కండక్ట్ సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు సమర్పించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

## మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం




**కారం పూడి, శుభోదయ డైనమిక్** కారంపూడి మండలంలోని కస్తూరిబాయ్ పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, అధికారులు కలిసి మొక్కలు నాటుతూ పచ్చదనం పెంపొందించాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో చెట్లను పెంచి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని వారు సూచించారు. అలాగే ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి, నీరు కలుషితమవుతున్నాయని పేర్కొంటూ, ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాలనే సంకల్పం తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంగులూరి అంజయ్య, ఎంపీపీ బొల్లినేడి శ్రీనివాసరావు, గోళ్ళ సురేష్, మునుగోటి సత్యం, చప్పిడి రాము, వున్నం లక్ష్మీనారాయణ, గాడిపతి పూర్ణయ్య, బొమ్మిన శేషగిరి, కటికల బాలకృష్ణ, తండ మస్తాన్ జానీ, బాలు నాయక్, నాగవరపు రాముడు, తుపాకుల రత్తయ్యతో పాటు ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి, ఏపీఓ కట్ట నాగేశ్వరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక చేయూత...!




**శుభోదయ డైనమిక్ న్యూస్ మఠంపల్లి :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం బకమంతుల గూడెం గ్రామంలో 10వ తారీఖున జరిగే లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి హుజూర్నగర్ భజన బృందం ఫాలోవర్స్ గ్రూప్ భక్తుల నుండి గ్రూప్ అడ్మిన్ లక్ష్మీ తిరుపతమ్మ మూల విరాట్ విగ్రహ దాతలు ఆకుల రాము రజనీ దంపతులు సేకరించిన 250 కేజీల బియ్యం 11 వేల రూపాయల నగదు రెండు క్వింటాల కూరగాయలు, 50 కేజీల పెరుగు సేకరించి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గుడి చైర్మన్ సిలువేరు నాగేశ్వరావు నాగమణి, దంపతులకు దాతలు పెద్దలు బాచి మంచి కొండయ్య, తూముల శ్రీనివాస్, చిట్టిపోతుల రమేష్, రామచెట్టి ఉపేందర్, ముదుంబయ్ దామోదరచార్యుల. చేతుల మీదుగా నిర్వాహకులకు అందజేయడం జరిగింది.

## బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము లో గోపూజ కార్యక్రమం



**శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్ :** బూరుగడ్డ లో శుక్రవారం" ఉదయము "గోమాతకి" గోపూజ కార్యక్రమం నిర్వహించినారు. గోమాతకు నాళం శ్రీనివాసరావు దంపతులు ములుగు భాస్కర్ ధర్మపత్ని వీణ దంపతులు వాస్తవ్యులులి
మంగళగిరి శలమాచార్యులు ధర్మపత్ని దేవకీ దంపతులు,జులకంటి ఉపేందర్ ధర్మపత్ని మమతా దంపతులు అరటిపండ్లు సమర్పించి నారు. ఈ కార్యక్రమంలో:-లి ఆలయ కార్యానిర్వహనాధికారి ఎంపీ లక్ష్మణ్ రావు, ఆలయ చైర్మన్ యరగాని భిక్షం గౌడ్, ఆలయ ధర్మకర్తలు:- యరగాని సతీష్. ప్రార్థన బోయిన గంగయ్య. గూడెపు నాగలింగం. అద్దంకి సంధ్య. పిట్టల గురవయ్య. కస్తల శంకర్. మరియు ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యులు. మరియు అద్దంకి నాగేశ్వరరావు. యరగాని గోపాలం. మాసంపల్లి సైదులు. సురభి సైదులు. సతీష్. వీరస్వామి వెంకటేశ్వరరావు. సైదేశ్వరరావు. మరియు సుజాత. విజయలక్ష్మి. లక్ష్మి. నరసమ్మ. పుష్ప. ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్, వై శ్రీనివాస్ రెడ్డీ. వై రమేష్. వై ఉపేందర్. మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,

## ఈవీఎంల గోదామును పరిశీలించిన కలెక్టర్



**నల్గొం బ్యూరో, శుభోదయ డైనమిక్** జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ శుక్రవారం అఖిలపక్ష రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంలు, వీవీప్యాట్ యంత్రాలు భద్రపరిచిన గోదామును పరిశీలించారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదామును తెరిపించి యంత్రాల భద్రత, నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగానే ఈ పరిశీలన చేపట్టినట్లు ఎన్నికల శాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్ నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులు వేగంగా పూర్తి చేయాలి: కలెక్టర్



**నల్గొండ బ్యూరో, శుభోదయ డైనమిక్** గొల్లగూడ డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయంలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం గృహ సముదాయాన్ని పరిశీలించిన ఆయన ఇళ్లలో మిగిలిన విద్యుత్, నీటి సరఫరా, తలుపులు, కిటికీలు తదితర పనులు పూర్తిచేయాలని సూచించారు. అలాగే పార్కులు, బస్తీ దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రం, సీసీ రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు.

## అన్ని రంగాల్లో మాదిగలు ఉన్నత స్థాయికి ఎదగాలి: గోవిందు నరేష్ మాదిగ



**చౌటుప్పల్, శుభోదయ డైనమిక్** మాదిగలు విద్య, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. గోవిందు నరేష్ మాదిగ అన్నారు. చౌటుప్పల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన బోయ దేవేందర్‌ను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించారు. ఈ సందర్భంగా గోవిందు నరేష్ మాట్లాడుతూ మాదిగలకు రాజకీయ గుర్తింపు రావడంలో మందకృష్ణ మాదిగ పాత్ర కీలకమని పేర్కొన్నారు. బోయ దేవేందర్ ప్రజాసేవతో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం



**శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్ :** మొక్కలు నాటుదాం రేపటి తరాల భవిష్యత్తును రక్షిద్దాం అంటూ రాయనిగూడెం సర్పంచ్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజీ గౌడ్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినారు. పెరిగిపోతున్న కాలుష్యం , ప్రకృతి వైపరీత్యాల దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ మొక్క నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సునీత వార్డు మెంబర్స్ గుండు లక్ష్మీ గురవయ్య అమరారపు తిమోతి రాజు రాచమల్ల శ్రీకాంత్ గుండు నరసింహ కంపాటి రాజు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నల్లగొండ ముత్తయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం




**శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్:** గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన నల్లగొండ ముత్తయ్య ఇటీవల మరణించారు. బీఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు వారి కుటుంబాన్ని ఓదార్చి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. నల్లగొండ ముత్తయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## సుక్క స్వామి జన్మదిన వేడుకలు






**సంస్థాన్ నారాయణపురం,శుభోదయ డైనమిక్** సర్వేల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుక్క స్వామి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ అధ్యక్షులు కరంటోతు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుక్క స్వామికి శాలువా కప్పి సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

